RNI NO : TELTEL/2023/89146 TELUGU DAILY

# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 230 | మంగళవారం 05 ఆగస్టు 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY

## రిపోర్టర్లు కావలెను




జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

97051 46268 77805 51339
98491 98098



# కాళేశ్వరం కమిషన్‌కు కేబినెట్ ఆమోదం

అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకుంటాం

రూ. లక్ష కోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం

అసెంబ్లీలో చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**శెనార్తి మీడియా, హైదరాబాద్,ఆగస్ట్4 :** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ

మిగతా 3వ పేజీలో..

## లైఫ్ సైన్సెస్ క్యాపిటల్‌గా హైదరాబాద్

ఇక్కడి నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు

2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ

లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

2

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు




# బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

* ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
* కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

**శెనార్తి మీడియా, హైదరాబాద్,ఆగస్ట్4 :** ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె

మిగతా 2వ పేజీలో..



2

## బీఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా



## బ్యారేజీల నిర్మాణంలో కేసీఆర్‌దే తుది నిర్ణయం

3

కాళేశ్వరం నివేదికపై అధికారుల కమిటీ అధ్యయనం



2

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్

అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరిక

## జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరేన్ కన్నుమూత

ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సీఎం హేమంత్

సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

3



### శిబూసోరెన్ మృతికి కేసీఆర్, కెటిఆర్ సంతాపం

## కేవలం బీసీలకే 42 % రిజర్వేషన్లు

* 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
* తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

**శెనార్తి మీడియా, హైదరాబాద్,ఆగస్ట్4 :** కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను

మిగతా 2వ పేజీలో..





## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

* కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు
* కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి
* పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపు

**శెనార్తి మీడియా, గజ్వేల్,ఆగస్ట్4 :** కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్

మిగతా 2వ పేజీలో..



## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

పోలీసులకు వరుస ఫిర్యాదులు

మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు

2

## రూ.7.08 లక్షల కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

3

కేంద్రమంత్రి పంకజ్ చౌదరి వెల్లడి